తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
20 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



# సారూ... మాకు న్యాయం చేయండి

## అదనపు కలెక్టర్‌కు దళితుల విజ్ఞప్తి

- అక్రమంగా తమ భూముల్లో బంజారా భవన్ నిర్మిస్తున్నారని ఫిర్యాదు
- విచారణ జరిపిస్తామని అదనపు కలెక్టర్ హామీ

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :**
తరతరాలుగా సాగు చేసుకుంటున్న తమ భూములను ఆక్రమించుకొని కొందరు బంజారా భవన్ ను నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని తమ న్యాయం చేయాలని కుల్కచర్ల గ్రామానికి చెందిన దళితులు వికారాబాద్ జిల్లా అదనప కలెక్టర్ సుధీర్ కు ఫిర్యాదు చేశారు. కొన్ని దశాబ్దాలుగా కుల్కచర్ల కు చెందిన నాలుగు దళిత కుటుంబాలు సర్వే నంబర్ 699 లో నాలుగు ఎకరాల్లో సాగు చేసుకుంటూ జీవనోపాధి గడుస్తున్నారు. అయితే కొందరు ప్రోత్బలంతో దళితుల భూముల్లో బంజారా భవన్ నిర్మించడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయమై స్థానిక తహసిల్దార్ కు వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమకు జీవనాధారమైన భూములను ఇప్పించాలని వారు అదనపు కలెక్టర్కు మొరపెట్టుకున్నారు. దీంతో అదనపు కలెక్టర్ సుధీర్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలియజేశారు.





## మరుగుదొడ్లు నిర్మించారు.. నిర్వహణ గాలికి వదిలేశారు

బొంరాస్ పేట మండలం తుంకిమేట్ల గ్రామ శివారులోని హైదరాబాద్ బీజాపూర్ 163వ జాతీయ రహదారిపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు వాహనదారుల సౌకర్యార్థం మరుగుదొడ్లను నిర్మించి ఏడాది గడుస్తున్నా వాటి నిర్వహణ మాత్రం గాలికి వదిలేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా

- జీహెచ్ఎంసీ ఎన్నికలలో కార్పొరేటర్ టికెట్ పాలమూరు వాసులకు ఇప్పించే బాధ్యత నాది
- తల్లి తండ్రులు పిల్లలకు మంచి విద్యను అందించేందుకు పాటు పడాలి: మంత్రి జూపల్లి



## ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన
# కేంద్ర ప్రభుత్వం వెంటనే సవరించాలి

### సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్, యు.బుగ్గప్ప




**తాండూరు ఫిబ్రవరి 19( జనం సాక్షి) :**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజా వెతిరేకంగా ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాసీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీనివాస్, యు.బుగ్గప్పలు మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్ లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌనిక వసతులను కేటాయింపులు తగ్గించి, సంపనులకు రాయితులు పెంచిందని,సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసింది అని విమర్శశించారు.అదే విదంగా వ్యవసాయ ఉత్తుపతులకు కనీస మద్దతుధర కల్పించాలని,ప్రభుత్వరంగాన్ని పైవేట్

# ఇదేమి వెర్రి రాజాజీ...

- మహాత్మురుడికి ఇచ్చే గౌరవం ఇదేనా..
- అశ్వంపై కత్తి పట్టి సవారి ఏమిటి..
- చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రోజున ఒక నాయకుని నిర్వాహకంపై సర్వత్ర చర్చ

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :**
దేశభక్తికి... దైవభక్తికి ధైర్యానికి మారుపేరు చత్రపతి శివాజీ మహారాజ్. నవతరానికి స్ఫూర్తి ప్రదాత అయినటు వంటి మహాత్ముని జయంతి వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. మేధావులు విద్యావేత్తలు రాజకీయ ఉద్దండులు చేస్తున్న వెర్రి నిర్వాహకం కారణంగా మహాత్ములకు అక్కడక్కడ ఇప్పటికీ అవమానాలు తప్పడం లేదు. ఇలాంటి సంఘటన వికారాబాద్ జిల్లా గొట్టిముక్కుల గ్రామంలో జరిగింది. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వికారాబాద్ మండలంలోని గొట్టిముక్కుల గ్రామానికి చెందిన యూత్ డాక్టర్ రాజశేఖర్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన గ్రామంలో జరిగిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ మెడలో పూలదండలు వేసి మహాత్ముడు సవారిచేసే అశ్వంపై కూర్చొని కత్తి పట్టుకుని సవారి చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజు ఇవ్వడం చర్చనీయాంశం అయ్యింది. డాక్టర్ రాజశేఖర్ కూర్చున్న అశ్వంపై చత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహం స్థాపించారు. చేతిలోడాలు పట్టుకుని అశ్వం పై సవారి చేస్తున్నట్లు భారీ విగ్రహాన్ని నెలకొల్పారు. ఇదే విగ్రహం కింద శివాజీ మహారాజ్ సవారి చేసే గుర్రంపై కూర్చుని డాక్టర్ రాజశేఖర్ ఫోటో దిగడం చర్చనీ యాంశం అయ్యింది. దేశ ప్రజలకు స్ఫూర్తిదాతగా నిలిచిన చత్రపతి శివాజీ మహారాజ్ ఎక్కడ.. ఎంతో కొంత చదువుకొని డాక్టరేట్ తీసుకొని శివాజీ మహారాజ్ తో సమానంగా పోల్చుకొని అశ్వం పై సవారి చేయటం ఎంతవరకు సబబని సర్వత్ర చర్చ జరుగుతుంది. మేధావులు విద్యావంతులు రాజకీయవేతలు యువతకు మహాత్ముల మార్గదర్శకాలను వివరించి వారి అడుగుజాడల్లో నడిచే ప్రయత్నం చేయాలి తప్ప. రాజకీయ లబ్ధి కోసం వెర్రి వేషాలు వేయటం ఏమిటన్నది ప్రశ్న....



# పాలమూరు బిడ్డలకు అండగా ఉంటా

**కూకట్ పల్లి పిబ్రవరి 19(జనంసాక్షి):** హైదరాబాద్ నగరానికి వలస వచ్చిన పాలమూరు బిడ్డలకు అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ జన్మభూమికాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావును బోనాలు, బతుకమ్మ, కోలాటంలతో స్వాగతం పలికారు. భారి క్రేన్‌తో మంత్రి గజ మాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ముంబాయి, పుణే నగరాలలేనే కాకుండా దేశ విదేశాలలో అనేక ఆకాశ హర్మాలు నిర్మించిన కూలీలు పాలమూరు కార్మికులేనని అన్నారు. ఎక్కడ ఉపాధి అవకాశాలు లభిస్తే అక్కడికి వెళ్లి కూలి పని చేసుకునే జీవించే నిస్వార్థ జీవులు పాలమూరు వాసులని అన్నారు. నగరంలో పొట్టకూటి కోసం వచ్చి లక్షలాది సంఖ్యలో నివాసం ఉంటున్న పాలమూరు వాసుల కష్ట సుఖాలను, సంక్షేమం కోసం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇటు వంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంఘం సభ్యులకు, పాలమూరు వాసులకు అండగా ఉంటానని అన్నారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘంకు తన ద్వారా 5 లక్షల రూపాయలు నిధిని సమకూరుస్తానని అన్నారు. అదే విధంగా ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులుగా పాలమూరు వాసులతో పాటు వేరే ప్రాంతాలకు చెందిన వారు కష్టం చేసుకుంటు నగరంలో జీవనం కొనసాగిస్తున్నారు. వారికి భవన నిర్మాణ కార్మికుల కార్డులను అందజేసి ప్రభుత్వం ద్వారా అందాల్సిన అన్ని సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సంఘం సభ్యులకు సూచించారు. అదే విధంగా పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లలకు మంచి విద్యను



అందించేందుకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నిష్ణాతులైన, అపార అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులతో విద్యా బోధన అందించేలా కృషి చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వేలాది సంఖ్యలో పాలమూరు వాసులు నివాసం ఉంటున్నారని, రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలలో పాలమూరు వాసులకు టికెట్ కెటాయించాలని స్థానికులు కోరడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడితో మాట్లడి తప్పకుండా పాలమూరు వాసులకు టికెట్ కెటాయించేలా చూస్తానని హామి ఇచ్చారు. పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం సభ్యులు ప్రస్తుతం అందిస్తున్న తమ సేవలు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించడానికి మరింత విస్తరించి ప్రతి ఒక్క నిరుద్యోగికి బాసటగా ఉండాలని, ప్రతి విద్యార్థికి తోడుగా ఉండాలని కోరారు. అనంతరం పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎం.ఏ. కరీమ్ మాట్లాడుతూ ఇప్పటికే పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకుడి కోసం పాలమూరు టీ స్టాల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా సంఘం కార్యాలయంలో త్వరలో గ్రంథాలయం, స్టడి రూంలను ఏర్పాటు చేసేందుకు సిద్ధం అవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు శ్రీధర్ పంతులు, గోపాస్ రవీందర్, సంకి సత్యం, గోపాస్ చంద్రశేఖర్, బంగారి బండి, దాసరి కుర్మయ్య, కందూరి రాములు, లోకేష్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, గోపాల్, సాయి, వెంకటేష్, యాదగిరి, శ్రీకాంత్, శ్రీరాం పాల్గొన్నారు.



## బొంరాస్ పేట మండలంలోని గిరిజన తండాల్లో ఎక్సైజ్ అధికారుల దాడులు

**160 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం 4 కేసులు నమోదు : ఎక్సైజ్ సీఐ వెంకటేష్**

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):** ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ రంగారెడ్డి జిల్లా, డిపిఈవో వికారాబాద్ గారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పాలబాయి తండా మేడిచెట్టు తండా బోడబండ తండా బాపల్లి తండాల్లో బుధవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టి 160 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందని కొడంగల్ ఎక్సైజ్ సీఐ వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా నాటు సారాయి తయారుచేసిన తయారుకి ఉపయోగించిన వస్తువులను కలిగి ఉన్నా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొడంగల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటు సారా, కల్తీకల్లు, అక్రమ మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మిన రవాణా చేసిన వ్యక్తుల గురించి కొడంగల్ ఎక్సైజ్ సీఐ కార్యాలయ ఫోన్ నెంబర్ 8712658751 కు కాల్ చేసి వివరాలు అందించాలని, అట్టి వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. దాడుల్లో కొడంగల్, పరిగి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం వెంటనే సవరించాలి

వారికీ అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకానికి శాతం నిధులు పెంచాలని,పట్టణాలకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి సబ్సిడీ పెంచాలని, మహిళా శిశు సంక్షేమం నిధులు కేటాయించి, స్కీమ్ వర్కర్లకు గౌరవ వేతనంలో కేంద్రం వాటా పెంచాలని అన్నారు. ప్రత్యామ్నాయ ప్రతిపాదనతో పార్లమెంట్లో ఫైనాన్స్ ఆమోదం చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో దేశవ్యాప్తంగా సిపిఎం, వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యపరిచి ఆందోళన ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,నాయకులు మహిబూబ్,రాజు,లాలప్ప, వెంకటేష్ధనియాలు బాలస్వామి శేఖర్,తదితరులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం

తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి) రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని యువ నాయకులు జుంటుపల్లి వెంకట్ పేర్కొన్నారు. బుధవారం తాండూర్ పట్టణం 19వ వార్డు సీతారాంపేటలో గొంధ్లి సమాజం ఆధ్వర్యంలో 395 వ.శివాజీ జయంతి సందర్భంగా రక్త దాన శిబిరాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకుడు గుంటుపల్లి వెంకట్ పాల్గొని రక్తదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానంగా పిలుస్తుంది అని తెలిపారు. గొంధ్లి సమాజం నుండి ప్రభుత్వ దవాఖాన లో రక్తం కొరత ను తెలుసుకొని వారి సమాజం ఆధ్వర్యంలో శివాజీ జయంతి సందర్భంగా రక్త దానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గొంధ్లీ సమాజ్ సిద్ధేశ్వర్ సాగ్రే.ప్రేమ్ కుమార్ సగ్రే,ప్రభాకర్ సగ్ర్, సుభాష్ సగ్రె,బోరే అంబాదాస్, సాగర్ యువకులు.విశాల్,తుషల్ సాగ్రె, సచిన్.సందీప్,.మరియు ప్రభుత్వ రక్త నిది కేంద్రం. డాక్టర్ సాయి కిరణ్ ,మోసిన్,. శ్రీనివాస్..లు సేకరణ చేశారు.

## మచ్చ బొల్లారంలో ఫిబ్రవరి 23న ఉచిత మెగా వైద్య శిబిరం



**అల్వాల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** మచ్చ బొల్లారం ప్రాంత ప్రజల కోసం ఫిబ్రవరి 23, 2025 (ఆదివారం) నాడు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. నార్ల సురేష్ సేవా సమితి, అరుంధతి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ శిబిరం మచ్చ బొల్లారం మార్కెట్ సమీపంలోని గణేష్ మందిరం వద్ద జరగనుంది. ఈ శిబిరం ఏర్పాటు కోసం ప్రాంత వాసులు, నార్ల సురేష్ సేవా సమితి నాయకులు కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరారు. వారి విజ్ఞప్తిని అంగీకరించిన ఎమ్మెల్యే, ఉచిత వైద్య సేవలు అందించేందుకు మద్దతు ప్రకటించారు. అరుంధతి ఆసుపత్రి నిపుణుల బృందం ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు అందించనుంది. నార్ల సురేష్ మాట్లాడుతూ, "పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంత వాసులు శోభన్, శరణ్, గిరి, అరుణ్, రవి, దశరథ్, శ్రీరాములు, మనోజ్, ధనరాజ్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ హయత్ నగర్ డివిజన్ కార్యదర్శిగా రమావత్ సక్రు నాయక్

హయత్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ హయత్ నగర్ డివిజన్ కార్యదర్శిగా రామావత్ సక్రు నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామావత్ సక్రు నాయక్ మాట్లాడుతూ సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం పార్టీ కౌన్సిల్ సమావేశం ఎస్ఏ డాంగే భవన్ న్యూ నాగోల్ లో సిపిఐ సరూర్నగర్ మండల కార్యదర్శి భాతరాజు నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శిలను ఎన్నుకున్నారని వారు తెలిపారు. పార్టీ ప్రజల కోసం అనునిత్యం శ్రమించే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులకు సిపిఐ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, సరూర్నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## అల్వాల్ సీఐ రాహుల్ దేవ్‌కు లోక్సత్తా పార్టీ సన్మానం




**అల్వాల్, ఫిబ్రవరి 19(జనం సాక్షి):** జాతీయ పోలీస్ అవార్డు పొందిన అల్వాల్ సీఐ రాహుల్ దేవ్‌ను లోక్సత్తా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన రాహుల్ దేవ్‌కు శాలువా కప్పి, బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్. చెందిల్, పవన్ కుమార్, వంశీ, వర కుమార్, రవి, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు. సీఐ రాహుల్ దేవ్ సేవలను ప్రశంసించిన వారు, ప్రజాసేవలో మరింత శక్తి నీడాలని ఆకాంక్షించారు.

## ఓల్డ్ ఆల్వాల్‌లో శ్రీ సాయి దత్త దేవాలయం వార్షికోత్సవం



**అల్వాల్, ఫిబ్రవరి 19(జనంసాక్షి):** ఓల్డ్ ఆల్వాల్ శ్రీ సాయి బృందావన్ కాలనీలోని జొన్న బండ శ్రీ షిరిడి సాయి దత్త దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవం పురస్కరించుకొని ఆలయం 17వ సంవత్సరంలో నుంచి 18వ సంవత్సరంలోకి ప్రవేశించిన సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణ కర్త, దాత మాచిరాజు జోగిరాజు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే, అన్నప్రసాద వితరణను నిర్వహించి భక్తులకు భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, ఎల్లారెడ్డి, రామచందర్ గౌడ్, శ్రీనాథ్, ప్రధాన అర్చకులు రాఘవ శర్మ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితోనే గ్రామాల అభివృద్ధి





- రూ.ఐదు లక్షలతో సీసీ రోడ్డు పనులు.
- కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి.

**తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోని గ్రామాల అభివృద్ధి సాధ్యమని కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం రేగొండి గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిదులతో సిసి రోడ్ రూ 5. లక్షల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి.మాట్లాడుతూ రేగొండి గ్రామపంచాయతీకి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేయించి దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో. తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జితేందర్ రెడ్డి, యువ నాయకుడు మహిపాల్ రెడ్డి ,తాండూర్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ కిరణ్, కోహిర్ రవి, విజయ పటేల్, బొర్రా నర్సింలు, ఎండి మైపూ స్, పీటర్ ,యాదప్ప ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎండి మహమూద్, మానయ్య ,పుల్ల మల్ల బందయ్య, కూరాటి భీమయ్య, కోనేరు అనంతయ్య, జంగలి లింగేష్ ,పాపయ్య దండగల చంద్రయ్య ,ఎండి హాజ పాషా, కోయిలుకుంది వెంకటయ్య, రత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తాండూరు మండలం సిరిగిరి పేట్ గ్రామానికి నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డు పనులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు ఉన్నారు.

# బషీరాబాద్ నూతన ఎంఈఓ రాములు నియామకం పట్ల తపస్ ఉపాధ్యాయ సంఘాల హర్షం

**బొంరాస్ పేట, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):** బషీరాబాద్ నూతన ఎంఈఓగా రాములు నియామకం పట్ల బొంరాస్ పేట, దుద్యాల,దౌల్తాబాద్,కొడంగల్ మండలాలకు చెందిన తపస్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బకారం మల్లయ్య,బొంరాస్ పేట మండల అధ్యక్షులు ముద్దాయి పేట వెంకటేష్,ప్రధాన కార్యదర్శి బకారం చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షురాలు శ్రీప్రియ, దుద్యాల మండల అధ్యక్షుడు శంకరప్ప, ప్రధాన కార్యదర్శి తేజస్విని దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి నాగేష్ కోడంగల్ మండల అధ్యక్షుడు కిష్టమొల్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

# గ్రామా నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా లక్ష్మణ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక.**



**శంషాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో పాలమాకుల గ్రామా నూతన కమిటీ ని బుధవారం ఎన్నుకున్నారు. పాలమాకుల గ్రామ కమిటీ అధ్యక్షులుగా కోడవత్ లక్ష్మణ్ నాయక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. పాలమకుల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, విక్రమ్ జనరల్ సెక్రెటరీ, బయ్యని మల్లేష్ కోశాధికారి, రంజిత్ నూతన పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులుగా జి యాదయ్య, శ్రావణ్ కుమార్, రాములు, యాదయ్య ,పోచన్న, కుమార్, రాజు, జరుపుల శీను, మల్లేష్, మధుసూదన్, సురేష్ గౌడ్, ఎండి గోరుని ఎన్నుకోవడం జరిగిందాన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్,బిఆర్ఎస్ నాయకులు కొనమొల్ల శ్రీనివాస్, దీపా మల్లేష్, రాజశేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ గౌస్ పాషా, రాజేందర్, వెంకట్ రెడ్డి, బిక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ రైతు సహకార సంఘం

# అభివృద్ధిని ప్రశంసించిన హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ అధ్యక్షులు

**తుర్కయంజాల్ ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**

తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం అభివృద్ధి కి చేస్తున్న సేవలు అమోఘం అని హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ బ్యాంక్ అధ్యక్షులు అన్నారు. బుధవారం సహకార విద్య శిక్షణ లో భాగంగా హిమాచల్ ప్రదేశ్ అపెక్స్ బాంక్ అధ్యక్షులు, డైరెక్టర్లు, సీనియర్ సిబ్బంది సంఘమును సందర్శించి సంఘ అధ్యక్షులు,టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి సంఘ సభ్యులకు అందించే సేవలు సంఘ అభివృద్ధికి కొరకు చేపట్టిన చర్యలు, పనివిధానము మొదలగు విషయముల గురించి తెలుసుకోవడం జరిగినది. అనంతరం సంఘ బ్రాంచీలు బి.ఎన్. రెడ్డి నగర్, కోహెడా లోని సంఘ గోదాములు సందర్శించి, సంఘ అబివృద్దిని చూసి సంఘ అధ్యక్షులవారికి అభినందనలు తెలియ



జేసినారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ సిటీఐ గౌతమ్, డీసీసీబీ ఏ జి ఎమ్ శైలజ, హిమాచల్ ప్రదేశ్ డెలిగేట్స్ జీ. బి. శర్మ, శక్తి చంద్ ఠాకూర్, ప్రేమ్ కంషల్ , సంఘ సెక్రెటరీ వై.రాందాస్, సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# దైవభక్తితో మానసిక ప్రశాంతత

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**



**చేవెళ్ల,ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** దైవ శక్తి మానసిక ప్రశాంతత కలుగుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో దుర్గమ్మ, మైసమ్మ, ఈదమ్మ, నాభిశిల విగ్రహ ప్రతిష్ఠాపన మరియు శ్రీ లక్ష్మీ అనంతపద్మనాభ స్వామి వార్షికోత్సవ మ హెూత్సవంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలన్నారు. దేవుని మార్గంలో అందరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గొనే ప్రతాప్రెడ్డి. దేవరంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నరహరిరెడ్డి, నాయకులు బేగరి విజయ్. గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# భరత్ నగర్‌లో కొత్త సీసీ రహదారి పనులు ప్రారంభం




**అల్వాల్, ఫిబ్రవరి 19(జనం సాక్షి):** భరత్ నగర్, కౌకూర్‌లో కొత్త సిమెంట్ కాంక్రీట్ రహదారి పనులు ప్రారంభమయ్యాయి, వీటి కోసం మొత్తం రూపాయలు 35 లక్షలు వ్యయం కానున్నాయి. ప్రధాన వలయం నుంచి అన్ని బెల్-నోట్స్ వరకు మిగిలిన పనులను పూర్తిచేయడంతో పాటు అదనంగా ఒక చిన్న భాగాన్ని చేర్చారు. అనంతరం, హెచ్ఎంటీ కాలనీ నివాసుల సంక్షేమ సంఘం సభ్యులు కాలనీలో అభివృద్ధి పనుల కోసం విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు పార్క్ కోసం చుట్టూ ఉంచే కంచె ఏర్పాటుకు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ మాట్లాడుతూ, భరత్ నగర్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని త్వరలో మరిన్ని మౌలిక వసతుల పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, మల్లికార్జున్, శివరాజ్, వెంకటేష్, విష్ణు, దేవా, నవీన్, హరి, నర్సిమ, చందు, శ్రీకాంత్, శివ, రాజేష్, దాస్, కొండయ్య, సునీత, హేమలత పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామాంలో సిసి రోడ్లు

**యాచారం, ఫిబ్రవరి 19 (జనం సాక్షి)**

యాచారం మండలం సింగారం గ్రామంలో నూతనంగా సిసి రోడ్లు నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేయడం సంతోషకరమని గ్రామంలోని బిజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి,మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్ర్యమంలో బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి, కడారి జంగయ్య యాదవ్,బొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ గెలిచిన వారికి బహుమతులు

జిల్లేడు చౌదరిగుడా (జనం సాక్షి) : కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ హఫీజ్. శ్రీధర్ రెడ్డి. రాజేష్ పటేల్. బంగార్ రాములు. ప్రమోద్ రావు. పి వెంకటేష్ అబ్దుల్ జబ్బార్. ఎంపిటిసి రాములు. మానేయ. నర్సింలు. జహంగీర్ నరేష్. ఎండి సలీం. మురళి. అమీర్ రామకృష్ణ లు పాల్గొన్నారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ దశదిన కర్మకు చీరాలలోని బండారి వ్యవసాయ క్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి, సంజయ్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి .మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రావుల శ్రీధర్ రెడ్డి, నందికంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పజ్జూరి పావని రెడ్డి ,ధనపాల్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. (కాప్రా జనం సాక్షి)

# కొమురన్న గెలుపు.. బీసీ సమాజం విజయంగా భావించాలి

- బిసిటిఏ, టిఆర్టియు, ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కరీంనగర్, అదిలాబాద్, నిజాంబాద్, మెదక్, ఉమ్మడి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్యని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పలు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. బిసిటిఏ, టిఆర్టియు, ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్, ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం హైదరాబాద్ నగరంలో బుధవారం నిర్వహించారు. బిసిటిఏ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణుడు మాట్లాడుతూ.. "బీసీ అభ్యర్థి బహుజన నేత మల్కా కొమురయ్య టీచర్స్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారు. వీరికి బీసీ సమాజం అంతా చేయూతనివ్వాలి. బీసీ బహుజన ఉపాధ్యాయ అధ్యాపకులు ఈ ఎన్నికల్లో మన ఓటు మన అభ్యర్థికి అని నినాదంతో వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి. ఈ గెలుపు బీసీ సమాజ గెలుపుగా భావించాలి. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు కొమరయ్య గెలవడం వల్ల బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఒకవేళ మల్కా కొమురయ్యని మనం గెలిపించుకోకపోతే బీసీ సమాజంలో ఉన్నటువంటి నేతలకు ఎవరికి ఏ పార్టీ కూడా అవకాశం కల్పించదు. అందుకే మేధావులమైన మనం ఉపాధ్యాయ అధ్యాపకులు బహుజన నేతకు ఓటు వేసి గెలిపించుకునే బాధ్యత మనందరిపైన ఉంది" అని అన్నారు. ఇప్పటికే మల్క కొమరయ్యకి ఓటు వేయాలని పాఠశాల కళాశాలలో నిర్ణయం తీసుకున్నారు. రాబోయే రోజుల్లో బీసీల రాజ్యం కోసం ఇది మొదటి అడుగుగా భావించాలి. వీరి మీద అనేక రకాల ఆరోపణలు ఇకనుంచి సోషల్ మీడియాలో ఆధిపత్య కులాల వారు పెడుతూనే ఉంటారు. వాటికి మనం కౌంటర్ ఇవ్వాల్సినటువంటి బాధ్యత కూడా మన మీదే ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు నగేష్ యాదవ్, ప్రైవేట్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బడేసావ్, బిసిటిఏ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గౌడ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు తిరుపతి, ప్రధాన కార్యదర్శి రామచందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## సహస్ర మిల్క్ పాయింట్ ప్రారంభోత్సవం

హయత్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూరు రోడ్డులో సహస్ర మిల్క్ పాయింట్ ను దొమ్మాటి సునీత గోపాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలు, పెరుగు, నెయ్యి, మినరల్ వాటర్, అన్ని రకాల పాల ఉత్పత్తులు లభిస్తాయని వారు అన్నారు. సహస్ర మిల్క్ పాయింట్ యజమాని దొమ్మాటి శివకుమార్ మాట్లాడుతూ నాణ్యమైన అన్ని రకాల పాల ఉత్పత్తులను సరసమైన ధరలకు అందిస్తానని తెలిపారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన కాలనీవాసులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరూరి వెంకటేష్, కొండాపురం యాదయ్య, రాజు, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఈట్టగోని నరసింహ, ఈసం శంకర్, పుట్ట శ్రీరాములు, గడ్డం సత్యనారాయణ, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు, రవాణా రంగాన్ని రక్షించండి

### భారతీయ న్యాయ సాహిత సెక్షన్ 106(1), (2) లను రద్దు చెయ్యాలి

### హయత్ నగర్ ఆటో యూనియన్ నిరసన

హయత్ నగర్ ఫిబ్రవరి 19(జనం సాక్షి) : కుంట్లూరు రోడ్డు ఆటో అడ్డా వద్ద తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాములు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు దేశంలో భారతీయ న్యాయ సహితలో ప్రమాదకరమైన సెక్షన్ 106(1), (2) లను రద్దు చేసి, రోడ్డు రవాణా రంగాన్ని రక్షించండి, రవాణా కార్మికులకు సామాజిక భద్రతా చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్మికుల డిమాండ్ ప్లే కార్డ్స్ తో నిర్వహించారు. ఎన్ వి యాక్ట్ 2019 ని రాష్ట్రంలో అమలు చేయొద్దు, ఈ చట్టాన్ని ఉపసంహరించుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమే ఆన్లైన్ యాప్ ఏర్పాటు చేసి తక్కువ కమిషన్ తో కార్మికులకు ఉపయోగపడే విధంగా తీసుకురావాలి. కేరళ తరహాలో తెలంగాణ ప్రభుత్వం కూడా ప్రభుత్వం మీద ఆర్థిక భారం లేకుండానే చెయ్యాలి, రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో క్యాబ్, బస్సు తదితర అన్ని రకాల ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వర్తింప చేయాలి, నాలుగు లేబర్ కోడ్స్ ని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలి. ఇన్కమ్ టాక్స్ పరిధిలో లేని అసంఘటిత రంగ కార్మికులకు నెలకు 7500 జీవన భృతి చెల్లించాలి. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పాలసీని రద్దు చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టాలి ఆహార, నిత్యవసర వస్తువులపై జిఎస్టిని ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంటగ్యాస్ పై కేంద్ర ఎక్సైంజ్ సుంకాన్ని ఘననీయంగా తగ్గించాలి. ఆటో డ్రైవర్ల ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ ను ప్రభుత్వమే భరించాలి. ప్రమాద బీమా రూపాయలు ఐదు లక్షలు ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం మొత్తం రవాణా కార్మికులకు వర్తింప చేయాలి, తదితర డిమాండ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు నక్క అశోక్ గౌడ్, యూనియన్ నాయకులు గువ్వల రమేష్, రామనపల్లి యాదయ్య, కుర్మా రాజు, సిహెచ్ చిరంజీవి, డి శ్రీహరి, సదా, శ్రీనివాస్, వెంకటేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదానికి నెలవుగా శేరిలింగంపల్లి చెరువుల సుందరీకరణ



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని అన్ని చెరువులను అద్భుతమైన రీతిలో సుందరీకరించడానికి మార్గాలను అన్వేషిస్తున్నామని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు హెచ్ఎండిఏ అధికారులతో కలిసి బుధవారం పలు చెరువులను పరిశీలన గావించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి జోన్ పరిధి తటకాలను పూర్తిస్థాయిలో సుందరీకరించి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు జెడ్సి వివరించారు. మల్కం చెరువు తరహాలో గంగారం, పటేల్ కుంట, దుర్గం చెరువులను అభివృద్ధిపరిచి పచ్చదనానికి, ఆహ్లాదానికి నెలవుగా తీర్చిదిద్దుతామని భరోసాను వ్యక్తంచేశారు. హెచ్ఎండిఏ నిధులతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ కొరకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. చెరువుల విస్తీర్ణం గుర్తించి చుట్టూ పటిష్టమైన రక్షణ వ్యవస్థ, గ్రీన్ లాన్, వాకింగ్ ట్రాక్, అందమైన విద్యుత్ లైట్లు, చిన్నారులకు ఆట పరికరాలను ఏర్పాటు చేయనున్నట్లు జోనల్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి పటిష్టమైన ప్రణాళికలను రూపొందించాలని జెడ్సి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. చెరువుల సుందరీకరణ, అభివృద్ధికి సంబంధించిన పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా ముందస్తుగానే న్యాయపరమైన అంశాలన్నింటిని పరిష్కరించి ముందుకు సాగాలని తాము భావిస్తున్నట్లు తెలిపారు. మాల్స్, హాల్స్ లకు ప్రత్యామ్నాయా లుగా పచ్చదనంతో వీనులకు ఆహ్లాదం అందించేలా చెరువుల సుందరీకరణను నిర్వహించనున్నామన్నారు. జోనల్ పరిధిలోని ప్రతి చెరువును పిక్నిక్ స్పాట్ గా మలచి శేరిలింగంపల్లి జోన్ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేసేలా గట్టి ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. వీటి పర్యవేక్షణపై ఏర్పాటు చేసిన అధికారులు విలువైన స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేయాలని, చెరువుల పరిసరాలలో నిర్మాణ, ఇతర వ్యర్థాలు పడవేయకుండా పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సిఈ రవీందర్, చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ రవి, డిఈ దుర్గాప్రసాద్, ఇరిగేషన్ డిఈ నళిని, హెచ్ఎండిఏ అధికారులు పాల్గొన్నారు.

## విహారయాత్రలో రెయిన్ బో పాఠశాల విద్యార్థులు



బొంరాస్ పేట, ఫిబ్రవరి 19 (జనం సాక్షి):మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలకు చెందిన విద్యార్థులు బుధవారం ఒకరోజు విహారయాత్రలో భాగంగా హైదరాబాద్ పరిసరాల్లోని చిలుకూరు బాలాజీ దేవాలయం,డ్రీమ్ వ్యాలీ,శిల్పారామంలను సందర్శించారని పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమద్, పార్వతీ, కవిత, సనా, సమ్రీన్, శ్రీలత, నవనీత, అపర్ణ, శ్వేత, అర్చన పాల్గొన్నారు.





# ఛత్రపతి శివాజీకి కొమురయ్య నివాళి

**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఛత్రపతి శివాజీ మహారాజ్ శౌర్యం, దార్శనికత స్వరాజ్య స్థాపనకు పునాది వేసిందని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్, ఉమ్మడి జిల్లాల బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అన్నారు. శ్రీ శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయం లో జరిగిన వేడుకల్లో మల్క కొమరయ్య పాల్గొన్నారు. శివాజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ వీరత్వానికి, ధైర్యానికి ప్రతీక అని పేర్కొన్నారు.

ఎల్లవేళలా శివాజీ మహారాజ్ మనకు స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ప్రజలకు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగనన సర్వే లో భాగంగాఎల్.బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ లో బీసీ కమిషన్ మెంబర్ రాపోలు జయ ప్రకాష్ తో కలిసి వివిధ కాలనీ లలో పర్యటించిన టీపీసీసీ ప్రతినిధి శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**హయత్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి ) :**

# అతివేగంతో ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన కారు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి19(జనం సాక్షి) :** అతివేగం, అజాగ్రత్తతో కారు నడుపుతూ లారీని ఢీకొట్టడంతో ప్రాణాపాయం నుంచి తప్పి గాయాల పాలయ్యారు. ఈ ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం తెల్లాపూర్ గ్రామం కు చెందిన విజయ్ కుమార్( 27), సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, ఆయనతో పాటు మరో అమ్మాయితో కలిసి సుజుకి ఫ్రాంక్స్ కారులో వెళుతుండగా, బిఆర్ నెం 9915ఎఫ్ వద్ద కుమార్ దగ్గరకు వెళుతుండగా, వారు సుజుకి ఫ్రాంక్స్ కారులో మై హెూమ్ గ్రావా, మూవీ టవర్స్, కోకాపేట్, సుమారు 4.30 గంటలకు విజయ్ కుమార్ వాహనాన్ని అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ వెనుక వైపు ఆగి ఉన్న బిఆర్ నెం టిజి05టి5659 లారీని ఢీకొట్టాడు.దీంతో విజయ్ కుమార్ మరొక బాలికకు గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సేవ ద్వారా వైద్య చికిత్స కోసం కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## అన్యాయంగా నా ఇంటిని కూల్చారని ఎండిపివోకి వినతి పత్రం

**మొయినాబాద్, ఫిబ్రవరి 19(జనం సాక్షి ):** తాను నిర్మించుకుంటున్న ఇంటిని అక్రమం గా కూల్చివేశారని కోరుతూ మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం ద్వారా బాధితుడు రేనట్ల దర్శన్ద్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మండల అభివృద్ధి అధికారి సంధ్యతో విషయం తెలుపుతూ చాకలిగూడ గ్రామానికి చెందిన రేనట్ల దర్శన్ గౌడ్ ఇంటి నిర్మాణం కోసం అప్పటి మాజీ సర్పంచ్ వద్ద వెంకటయ్య వద్ద 2009 జూలై 26వ తేదీన ఇంటి పర్మిషన్ తీసుకున్నట్లు తెలిపారు. పాత ఇంటిని మరమ్మత్తులు చేసుకుంటుండగా జేసీబీతో పంచాయతీ కార్యదర్శి కూల్చడం జరిగింద ని పేర్కొంటూ మండల అభివృద్ధి అధికారికి వినతిపత్రం ద్వార తెలియజేశారు. తమ ఇళ్లు నిర్మాణంలో ఉన్నప్పుడు కూల్చి వేయ డం ఆస్తినష్టం జరిగిందని నాకు న్యా యం చేయాలని కోరుతూ దర్శన్ద్ అధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి అధికారి సంధ్య వివరణ ఇస్తూ నేడు గురు వారం గ్రామంలో గ్రామ సభ నిర్వ హించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

## అదుపు తప్పి విద్యుత్ ప్రాంభాన్ని ఢీ లారీ తప్పిన ప్రమాదం



**చేవెళ్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** అతివేగం అజాగ్రత్తగా వాహనం డ్రైవ్ చేస్తూ రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్థంభానికి లారీ ఢీకొన్న సంఘటన బుదవారం సాయంత్రం చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని పామెన గేట్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా నావాల్పేట్ నుంచి చేవెళ్ల మీదుగా షాద్నగర్ వైపు వెళ్తున్న మైనింగ్ లారీ డ్రైవర్ లారీని అతివేగంగా నడుపుతూ చేవెళ్ల మండల పరిధిలోని పామెన గేట్ సమీపంలోకి రాగానే వేగంగా ఉన్న లారీ అదుపు తప్పి రోడ్డుకు కొద్ది దూరంలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ స్టాంబానికి వేగంగా వచ్చి లారీ ఢీకొట్టింది. దీంతో లారీలో డ్రైవర్ ఒక్కడే ఉన్నాడు. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాదం గమనించి ఇతర వాహనదారులు వెంటనే విద్యుత్ అధికారులకు చెప్పి విద్యుత్ సరఫరాను నిల్చివేశారు. కాగా విద్యుత్ స్థాంభం మాత్రం పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ మేరకు పోలీస్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని రైతు మృతి



చేవెళ్ల,ఫిబ్రవరి 19 (జనంసాక్షి) పొలం పనులు ముగించుకుని ఇంటికి వేళ్లేందుకుగాను రోడ్డు దాటుతున్న రైతును గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో రైతు మృతి చెందాడు. ఈ సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండాల గేట్ వద్ద చోటు చేసుకుంది. పోలీస్లు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. చేవెళ్ల మండల పరిధిలోని అల్లావాడ గ్రామానికి చెందిన యాలాల వెంకటరెడ్డి (60) రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం లో పనులు ముగించుకుని ఇంటికి వద్దామని బెంగూళూర్ ముంబాయి జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం వెంకట్ రెడ్డిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకట్రెడ్డి రోడ్డుపై పడిపోవడంతో అటుగా వెళ్తున్న వారు గమనించి వెంకట్రెడ్డిని హుటహుటిన చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో నగరంలోని ఆసుపత్రికి తీసుకెళ్తుండగా చేవెళ్ల పట్టణం దాటుతుండగానే వెంకటిరెడ్డి మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## కోకాపేటలో జ్యోతిర్లింగాల మహా పడిపూజ

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి19(జనం సాక్షి) :** గండిపేట మండలం కోకాపేటలో ని భవాని శంకర ఆంజనేయ లో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగాల మహా పడిపూజ కన్నుల పండువగా జరిగింది. బుధవారం కోకాపేట మాజీ సర్పంచ్ రామేశ్వరం మంజుల యాదగిరి, ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ రాజు గురు స్వామి కరములచే జ్యోతిర్లింగాల మహాపడి పూజ గ్రామం నుండి పెద్ద ఎత్తున భక్త సంద్రం పాల్గొని హర మహాదేవ, ఓం నమశ్శివాయ నమః నామ స్మరణతో దేవాలయ ప్రాంగణమంతా మార్మోగింది. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం శివ స్వాములు కఠోర దీక్షతో మండల పూజలో ఇరుముడి కట్టుకొని శ్రీశైలం తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం గురు స్వామి గడ్డ కుమార్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సాయిరాం ముదిరాజ్, సంతోష్ కుమార్ గురుస్వామి లు, శివ స్వాములు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి చేరిన హస్తం పార్టీ నాయకులు

### పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన మాజీ జెడ్పిటిసి దశరథ నాయక్



**కద్దాల్ ఫిబ్రవరి19(జనంసాక్షి):**మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది.బుధవారం హస్తం పార్టీకి చెందిన నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.కద్దాల్ మండలంలోని గోవిందాయి పల్లి తండా నుండి పలువురు యువ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ యువకులను కద్దాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోవడంతో పాటు,రేవంత్ రెడ్డి పాలన నచ్చక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు.బారసా లో చేరిన కేతావత్ గణేష్,పాత్లావత్ జైపాల్,కెతావత్ గోపాల్,సభావత్ మునిందర్,సభావాత్ దశరథ్,సభావత్ నరి,సభావర్ మల్లేష్,పార్టీ కండువా కప్పుకొని గులాబీ గూటికి చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,ఎంపిటిసిలు లచ్చిరాం నాయక్,ప్రియా రమేష్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ,నాయకులు సంతోష్ కుమార్, గోపాల్, అంజి, హంజెద్, శివరాం, దాస్య, గోపాల్, శ్రీకాంత్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే

**తాండూరు (జనంసాక్షి) :** నియోజకవర్గంలోని కాశింపూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య బిల్స్ రాక ఆత్మ హత్య యత్నం చేసి వికారాబాద్ హాస్పిటల్ లో చికిత్స పోందారు. బుధవారం డిశ్చార్జ్ అయిన సందర్భంగా హాస్పిటల్ బిల్ తగ్గించాలని కోరారు. ఈ విషయమై మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన పైలెట్ రోహిత్ రెడ్డి ప్రైవేటు ఆసుపత్రిలో యాజమాన్యంతో మాట్లాడి బాతితునికి తగిన న్యాయం చేయాలని కోరారు. స్పందిన వైద్యులు వెంటనే వైద్యఖర్చులలో తగ్గించారు.దీంతో వెంకటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లమ్మ, మైసమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

### జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి తో పాటు జ్యోతి భీమ్ భరత్

**మొయినాబాద్, ఫిబ్రవరి 19(జనం సాక్షి):** మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ రక్త మైసమ్మ శ్రీ ఎల్లమ్మ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మరియు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ అనంతరం జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ...ఈ నూతనంగా నిర్మించిన దేవాయలంలో శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ గ్రామ ఆడబిడ్డలు, వివిధ గ్రామాల నుండి వచ్చిన ఆడబిడ్డలు బోనాల కార్యక్రమం చాలా అంగరంగ వైభవంగా నిర్వహించారు అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు అని అన్నారు. అమ్మవారి చల్లని చూపు ప్రజల అందరిపై తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ఎల్లమ్మ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో పాల్గొనడం పట్ల చాలా సంతోషంగా ఉందని అన్నారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నానని అన్నారు. తెలంగాణ సంస్కృతీసంప్రదా యాలకు ప్రతీక అయిన వన దేవతల పండుగల విశిష్టతను భావితరాలకు అందజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీ లు , ప్రజా ప్రతినిధులు మాజీ చైర్మన్లు మహిళా నాయకురాళ్ళు మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన అమరన్ బ్యాటరీస్, తిరునల్ వెల్లి తాటిబెల్లం హెూటల్ ప్రారంభం



**హయత్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి)** హయత్ నగర్ డివిజన్ పరిధి లోని కుంట్లూరు రోడ్డు, రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ఎదురుగా బుధవారం నివేదిత ఎంటర్ప్రైజెస్, తిరునల్ వెల్లి తాటి బెల్లం కాఫీ టీ హెూటల్ ను హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామా ప్రభాకర్ రెడ్డి, అమరాన్ బ్యాటరీస్ సంస్థ నిర్వాహకులు దీపక్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి నివేదిత ఎంటర్ప్రైజెస్ నిర్వాహకులు అరూరు వెంకటేష్, దొమ్మాటి అనిల్ కుమార్, పగిళ్ళ మహేష్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా, స్వయం ఉపాధిని కల్పించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. వెంకటేష్, అనిల్, మహేష్ లను ఆదర్శంగా తీసుకోని యువత ముందుకు పోవాలని వారు అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల వాహనాలకు నాణ్యతతో కూడిన అమరాన్ బ్యాటరీస్, ఇన్వెర్టర్స్ తక్కువ ధరలకు అందుబాటులో ఉంటాయని అన్నారు. తిరునెలవేలి ప్రత్యేకత అయిన తాటి బెల్లం టీ, కాఫీ లభిస్తుందని, ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుందని తెలిపారు. ఇవి సాధారణ చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయన్నారు. ఆరోగ్యకరమైన మితాస తాటి బెల్లం సహజమైన చక్కెరయిన సుక్రోస్, గ్లూకోజ్, ఫ్రుక్టోస్ ను కలిగి ఉంటుందని తెలిపారు. ఇది శరీరానికి తక్షణ శక్తిని అందిస్తుంది, జీర్ణ వ్యవస్థకు మేలు తాటి బెల్లం, జీర్ణక్రియను మెరుగుపరిచే మంచి గుణాలు కలిగి, అజీర్ణ సమస్యలతో బాధపడే వారికి ఇది ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కొండాపురం యాదయ్య, రాజు, దొమ్మాటి సునీత గోపాలు, శుభోదయ కాలనీ అధ్యక్షుడు ఇట్టగోని నరసింహ, మాజీ అధ్యక్షుడు సారా శ్రీనివాస్ గౌడ్, పుట్ట శ్రీరాములు, గడ్డం సత్యనారాయణ, ఈసం శంకర్, సుమన్ రెడ్డి, శివకుమార్, నరేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జీవితాన్ని

# యువత ఆదర్శంగా తీసుకోవాలి

**కూకట్ పల్లి పిబ్రవరి 19(జనంసాక్షి ):** చత్రపతి శివాజీ అందరి నాయకుడని బిజెపి నేతలు మాత్రం శివాజీ తమ నేత అని ప్రచారం చేసుకోవడం వారి స్వార్థానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. చత్రపతి శివాజీ ప్రజలకు ఎనలేని సేవలందించి ఆదర్శ పరిపాలకుడిగా సత్ప్రవర్తనతో పరిపాలన అందించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్ నుండి రోడ్ నెంబర్ 1 లో జరిగిన జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవచేయడం, తాను చేస్తున్న పనిపట్ల అంకితభావం, మచ్చలేని వ్యక్తిత్వం ఆయనలి అనుచరులకు, ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి. భారతదేశాన్ని ఎందరో రాజులో ఏలినప్పటికీ ఈ లక్షణాలే శివాజీని గొప్పరాజుగా చేసాయని అన్నారు. సుధీర్యుద్ధ కాలంలో లెక్కలేనన్ని యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. సుదీర్ఘ కాలం యుద్ధంలో ఓడిపోయిన శత్రువుల రాజ్యంలో ఉన్న యుద్ధం చేయలేనివారికి, స్త్రీలకు, పసివారికి సహాయం చేసిన గొప్ప నాయకుడు అన్నారు. లౌకిక పాలకుడు.



శివాజీ అన్ని మతాలకు అనుకూలంగా ఉండి, అన్ని మతాల ప్రజలను బాగా చూసుకునేవాడు. ముస్లింలకు వ్యతిరేకంగా అనేక తిరుగుబాట్లు చేసినప్పటికీ ఆయన పాలనలో ముస్లింలు తగిన విదంగా గౌరవించబడ్డారు. అనేక మసీద్ లు నిర్మించిన హిందూ పాలకుడు.మనువాద%శీ% అమలులో లేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మైకల్, రాజేష్ గౌడ్, లక్ష్మి, అశోక్ ముదిరాజ్, కిట్టు, రాజు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామ కృష్ణారెడ్డి, సుభాష్, శివాజీ స్టాచ్ సభ్యులు రాజ్ కుమార్ జాదవ్, సురేష్ జాదవ్, మరియు భారీ సంఖ్యలో యువకులు యువతులు చత్రపతి శివాజీ అభిమానులు ఎన్ సి సి సభ్యులు పాల్గొన్నారు.



**శంషాబాద్, (జనంసాక్షి) :** శంషాబాద్ మండలం ముచ్చింతాల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్క వేణుగోపాల్, మండల అధ్యక్షులు చిటికల వెంకటయ్య,కోన్నెమొల్ల దేవేందర్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు.



**రాజేంద్రనగర్,(జనం సాక్షి) :** అత్తాపూర్ రామ్ మందిర్ రామ్ బాగ్‌లో నిర్వహించిన శివాజీ మహారాజ్ శోభాయాత్రలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని శివాజీ జయంతి ఉత్సవాలు ప్రారంభించారు. అత్తాపూర్ లో శివాజీ చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ పాల్గొని చత్రపతి శివాజీ పూల మాల వేసి జయంతి ఉత్సవాలు ప్రారంభించారు.



**కొడంగల్ ,ఫిబ్రవరి 19 (జనం సాక్షి):** ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధిలో తనదైన పాత్రను పోషించాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కొడంగల్ మండల పరిధిలోని ఉడిమేశ్వరం గ్రామంలో శివాజీ నూతన ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ మధు సూదన్ యాదవ్, నాయకులు మధు యాదవ్, ఎరన్ పల్లి శ్రీనివాస్,విజయ్,రాహుల్ యాదవ్, అంజి, కోట్ల యాదగిరి, విష్ణు వర్ధన్ రెడ్డి,కోట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతి మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, రవీందర్ యాదవ్, లక్ష్మీనారాయణ గుప్తా, వక్తలు నారాయణరెడ్డి బత్తుల మల్లయ్య, సుర్తి మోహన్, ఓం ప్రకాష్, రవీందర్ నాయక్ ,రాహుల్, శ్రీనివాస్ గౌడ్, పప్పుడాగా, రాధాకృష్ణ పాల్గొన్నారు.





**తుర్కయంజాల్ (జనం సాక్షి) : తుర్కయంజాల్ మున్సిపాలిటీలో శివాజీ జయంతి వేడుకలు బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ విగ్రహం నుంచి మొదలైన బైక్ ర్యాలీ రొక్కం సత్తిరెడ్డి, రాగన్నగూడ,మన్నెగూడ తుర్కయంజాల్ గ్రామాల మీదుగా శివాజీ చౌక్ వద్ద వరకు ర్యాలీ నిర్వహించారు.**



**కుత్బుల్లాపూర్ (జనం సాక్షి) :**చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే కేపీ వివేకానంద నియోజకవర్గంలోని జయ దర్శనీయని ఎంక్లేవ్, పోచమ్మ గడ్డ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరై చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నమ్మిన ధర్మాన్ని పాటిస్తూనే ఇతర మతాల పట్ల లౌకిక తత్వాన్ని చాటిన మహారాజు చత్రపతి శివాజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్నాఫ్ శ్రీశైలం యాదవ్, ప్రభాకర్ రెడ్డి, ఫాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ కృష్ణ సాగర్, మంజుల కుమార్, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు , బి ఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**పెద్దెముల్ (జనం సాక్షి) : ఛత్రపతి శివాజీ 395 జయంతిమండల కేంద్రంలోని శివాజీ నగర్‌లో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.**



**చేవెళ్ల (జనంసాక్షి) : మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముడిమ్యాల సొసైటీ చైర్మన్ గోనే మన్సూరాబాద్ డివిజన్‌లోని బొమ్మలగుడి శివాజీ చౌరస్తా, వివిధ ప్రాంతాలలో శివాజీ మహారాజ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.**



**హయత్ నగర్ (జనం సాక్షి) : జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి, శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. చైతన్యపురి డివిజన్ చత్రపతి శివాజీ జంక్షన్‌లోటీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, శివాజీ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దాసరి మల్లేశం, పేరాల చంద్రశేఖర్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.**



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి) : మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో హిందూ సేన ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరె సికిందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనంగాళ్ల యాదయ్య, మాజీ ఎంపీటీసీ లాలగారి శ్రీకాంత్, బత్తుల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దసరామోని అశోక్, నరేందర్ రెడ్డి, మహేష్ చారి పాల్గొన్నారు.**



**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) : దండుమైలారం పాఠశాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ ఆధ్వర్యంలో పాఠశాలలో చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.**



**బొంరాస్ పేట, (జనం సాక్షి): మండల కేంద్రంతో పాటు బురాన్ పూర్, తుంకిమెట్ల, గ్రామాల్లో హిందు వాహిని, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా శోభాయాత్ర నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఆయా గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.**